క్లుప్తంగా

ఆపిల్ కిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో బోనాలు



వివిధ వేషధారణలో విద్యార్థులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారు, పోతరాజుల వేషధారణలో ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, సిబ్బంది గౌతమి, పద్మ, సన, బేబా, రజిత పాల్గొన్నారు.

రామగుండం ఎంవీఐగా సంతోష్‌రెడ్డి



జ్యోతినగర్: రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.సంతోష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఆర్థికసాయం అందజేత

పాలకుర్తి: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన పోతురాజుల లింగయ్య కుటుంబాన్ని బుధవారం రామగుండం కార్పొరేటర్ కౌశికలత పరామర్శించారు. ఇటీవల లింగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా వారి ఇంటికి వెళ్లిన కౌశికలత రూ.10వేలు అందజేశారు. కేశోరాం సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ, గాజుల ప్రసాద్‌గౌడ్, బత్తిని సతీశ్, కొండ కృష్ణ, నేరేళ్ల సాగర్, నెరువట్ల సతీశ్, డాక్టర్ రాజు, తిరుపతి పాల్గొన్నారు.

గ్రామాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి

రామగుండం: గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందించాలని బుధవారం పీవైఎల్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి అంతర్గాం మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో ఆశావర్కర్లకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పీవైఎల్ రాష్ట్ర నాయకుడు ఆరుముళ్ల తిరుపతి, కొల్లూరి అమృత, కోడిపుంజుల స్వప్న, ఎం.శంకరమ్మ, రూపాశ్రీ, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేర్గు చంద్రయ్య, కొల్లూరి మల్లేశ్, బాబు, రమేశ్, కుమార్, నసీరొద్దీన్ ఉన్నారు.

నీట మునిగిన పొలాలు



నీట మునిగిన వరిపొలాలను చూపిస్తున్న రైతు

ఎలిగేడు: వారంరోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు మండలంలోని లాలపల్లి తోపాటు పలు గ్రామాల్లో పంటపొలాలు నీట మునిగాయి. నాటు వేసిన మొదటి దశలోనే పొలాలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటమునిగిన పొలాలను వ్యవసాయశాఖ అధికారులు గుర్తించి, నష్టం వివరాలను ప్రభుత్వానికి అందజేసి పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

'కేంద్రియ' బాలికలకు బ్యాడ్మింటన్ పోటీలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో హైదరాబాద్ రీజియన్ కేంద్రియ విద్యాలయ సంఘటన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్(బాలికలు) పోటీలు గురువారం, శుక్రవారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి శోభన్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలను ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. స్పందన, జ్యోతిక క్లబ్‌లోని ఇండోర్ స్టేడియంలో జరగనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ రీజియన్‌లోని కేంద్రియ విద్యాలయాలకు సంబంధించిన 39 మంది బాలికలు, 15 మంది ఎస్కార్ట్ టీచర్లు పాల్గొనే పోటీలకు వ్యాయామ అధ్యాపకురాలు పూజ, కోచ్ కృష్ణయ్య ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

28న కట్ట మైసమ్మ బోనాలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మగుండమ్మ చెరువు సమీపంలో గల కట్టమైసమ్మ తల్లి బోనాలను 28న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అభివృద్ధి సలహాదారు కొండపాక శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు బోనాలలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, అశోక్, లక్ష్మణ్, సతీశ్, మహేశ్ కోరారు.

కాలువ నిండా మురుగే



కాలువలో నిలిచిన మురికినీరు, పెరిగిన పిచ్చిమొక్కలు



శుభ్రం చేయాలని నిరసన తెలుపుతున్న ప్రజలు (ఫైల్)

- ఇళ్ల మధ్య మురికికాలువ
- దోమల బెడద, దుర్వాసనతో ఇబ్బందుల్లో ప్రజలు
- ప్రబలుతున్న వ్యాధులు
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ఓదెల: ప్రజలు పరిశుభ్రత పాటించాలి, ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలి అని చెప్తున్న అధికారులే నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. రోగాల బారిన పడుతున్నాం, ఇళ్ల మధ్యలో ఉన్న కాలువలో నిలిచిన మురుగు నీటిని తొలగించాలని, తమ సమస్య పరిష్కరించాలని ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మండలంలోని కొలనూర్ గ్రామంలో ఇళ్ల మధ్య ఉన్న కాలువ మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వ్యాపించి జనాలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలోని రెండో వార్డులో ఇళ్లమధ్యలో ఉన్న మురికి కాలువ దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో అంటు వ్యాధులు ప్రబలి కాలనీవాసులు రోగాల పాలవుతున్నారు. అంతేకాకుండా ఒక మూడేళ్ల ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు అందులో పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు కాపాడారు. ఎవరూ చూడకపోతే పరిస్థితి ఎలా ఉండేదో అని వారు భయాందోళన చెందుతున్నారు.

ఏడాదిగా శుభ్రం చేయని వైనం

కాలువలో పిచ్చిమొక్కలు పెరగడంతో రాత్రిపూట పాములు, విషపురుగులు వస్తున్నాయిన ఆందోళన చెందుతున్నారు. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఏడాదికాలంగా ఈ కాలువను శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచి దోమలకు ఆవాసంగా మారిందని, మురుగు వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలో పెరిగిన పిచ్చిమొక్కలు, లను తొలగించి, కాలువను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు



మా వార్డులో ప్రధాన రహదారికి పక్కనున్న మురికి కాలువను శుభ్రం చేయాలని పలుసార్లు కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదు. ఏడాదిగా మురికి కాలువను శుభ్రం చేయడం లేదు. మురుగు నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి.

– సామ మోహన్‌కుమార్, కొలనూర్

కాలువను శుభ్రం చేయాలి



2వ వార్డులోని మురికికాలువ పూర్తిగా దుర్గంధంతో నిండడంతో దుర్వాసన వస్తోంది. దోమలు పెరగడంతో వార్డు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే కాలువను శుభ్రం చేయాలి.

– బైరి సంతోష్, కొలనూర్

పాములు వస్తున్నాయి



మురికికాలువలో పిచ్చిమొక్కలు పెరగడంతో రాత్రిపూట పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. చాలారోజుల నుంచి కాలువలో మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసనకు ఇంట్లో ఉండలేకపోతున్నాం. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

– కనుకుంట్ల శారద, కొలనూర్

బీసీ డిక్లరేషన్ అమలుపై నిర్లక్ష్యం తగదు



ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

రామగుండం: బీసీ డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మట్టి కరువక తప్పదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ మెరిట్‌తో సంబంధం లేకుండా ఉచిత విద్య అందిస్తామని, యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీలో లబ్ధిదారులకు అకౌంట్లలో రూ.2లక్షలు వేస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు మేర్గు హన్మంత్‌గౌడ్, క్యాతం వెంకటరమణ, మిట్టపల్లి సతీశ్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేశ్, గోపగాని నవీన్‌గౌడ్, పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, అందె రాజ్‌కుమార్, ప్రవీణ్, పద్మ, మనోహర, ఆలకుంట మహేశ్, గోగుల రమేశ్, బత్తుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిరుపేద ఇంటి నిర్మాణానికి చేయూత



నగదు అందజేస్తున్న కౌశికహరి దంపతులు

పాలకుర్తి: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన తాళ్ల తిరుపతి అనే నిరుపేద కుటుంబం ఇంటి నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు, కేశోరాం కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి బుధవారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. తిరుపతి–లావణ్య దంపతుల కుమారుడైన వెంకటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఇటీవల తిరుపతి దంపతులను పరామర్శించేందుకు వారి ఇంటికి వెళ్లిన కౌశికహరి దంపతులు కూలిపోయిన ఇంటిని చూసి చలించిపోయారు. సొంతంగా ఇంటిని నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా జయ్యారంలోని తిరుపతి ఇంటికి వెళ్లిన కౌశికహరి, కార్పొరేటర్ కౌశికలత నగదుతో పాటు రెండు ట్రిప్పుల ఇటుకను అందజేశారు. కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, నాయకులు చింతకింది సత్యనారాయణ, పున్నం సాగర్, గాజుల ఐలేశ్, కల్లెపు మదన్‌మోహన్‌రావు, బత్తిని సతీశ్, డాక్టర్ రాజు, ముత్యం లక్ష్మణ్, ఆశాలు, ఉదయ్, తోడేటి రవికుమార్, శంకర్‌గౌడ్ ఉన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం ముందుకు సాగుతోందని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. జీడీకే–5 ఓసీపీలో రూ.13లక్షలు వెచ్చించి క్యాంటీన్, రూ.50లక్షల వ్యయంతో నెలకొల్పిన వాషింగ్ పాయింట్‌ను బుధవారం జీఎం ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ మాట్లాడుతూ సంస్థ సీఅండ్ఎండీ ఉద్యోగుల సంక్షేమం, గనుల్లో అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. పాత క్యాంటీన్‌ను రూ.13లక్షలతో ఆధునీకరించి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే డంపర్లు, డోజర్లు, షావల్స్, భారీ యంత్రాల వాటర్ వాషింగ్ కోసం రూ.50లక్షలు వెచ్చించినట్లు వివరించారు. ప్రస్తుతం వందశాతం ఉత్పత్తి సాధిస్తున్నామని, రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అరెల్లి పోషం, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, మేనేజర్లు రామస్వామి, అనిల్‌గబాలే, సేఫ్టీ అధికారి పానోగోటి శ్రీనివాస్, వర్క్‌షాప్ డీజీఎం జితేందర్ సింగ్, సివిల్ ఏజీఎం నాగేశ్వర్‌రావు, డీవైఎస్‌ఈ వరప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పారిశుధ్య కార్మికులకు పాదరక్షలు, సబ్బులు పంపిణీ

కోల్‌సిటీ: పారిశుధ్య సిబ్బంది రక్షణపరంగా జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని నగర మేయర్ బంగి అనిల్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌తో కలసి పారిశుధ్య కార్మికులకు పాదరక్షలు, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

మైనార్టీలకు ఉపాధి చూపాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని యజ్ఞ ఎన్‌లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు పల్లె శాంతిరాజ్ కోరారు. కలెక్టరేట్‌కు బుధవారం విచ్చిన రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబితను కలిసి వినతిపత్రం అందించారు.

ఉచితంగా దయాబెటిక్ పరీక్షలు

ధర్మారం: మండల కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ రాజారెడ్డి స్మారకార్థం ఉచితంగా డయాబెటిక్ పరీక్షలు చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి ఆధ్వర్యంలో స్థానిక శ్యామల ఆసుపత్రిలో నిర్వహించిన ఈ శిబిరంలో 45మందికి పరీక్షలు చేశారు.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ

రామగుండం: మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సదర్భంగా పట్టణంలోని స్థానిక కార్పొరేటర్ కౌశికలత పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్స్ అందజేశారు. కార్మిక సంఘాల నేత కౌశిక హరి, నాయకులు శంకర్, గంగాప్రసాద్, నిమ్మరాజుల రవి, మాడిశెట్టి రవి, శ్రీనివాస్, కళ్యాణ్, డాక్టర్ ముస్తాఫా, శంకర్, శ్రీనివాస్, కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు. కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ తబితా ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

కారును ఢీకొన్న లారీ

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం క్రషర్‌నగర్ రాజీవ్ రహదారిపై బు ధవారం కారును వెనుక వైపు లారీ ఢీకొన్న ఘట నలో ముగ్గురికి గాయాలయ్యాయి. పెద్దపల్లి మండలం రాగినేడుకు చెందిన వినయ్‌కుమార్ తన భార్య సాత్విక, మధురమ్మలతో కలిసి కారులో గోదావరిఖని వైపు వస్తుండగా క్రషర్‌నగర్‌లో వెనుక వైపు నుంచి వచ్చిన ఓ లారీ ఢీకొంది. కారు అదుపుతప్పి కరీంనగర్ వైపు వెళ్లే రోడ్డు వైపు దూసుకెళ్లింది. కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. బ్లూ కోల్ట్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

బీఆర్ఎస్ పాలనలో రైతులకు కష్టాలు

మంథని: బీఆర్ఎస్ పాలనలో రైతన్నలు నిండా మునిగారని, కష్టాల పాలయ్యారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఆరోపించారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయకులు వొడ్నాల శ్రీనివాస్, శివ, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగారావు, నూకల బానయ్య, గోటికార్ కిషన్, కిష్టయ్య, గుండా రాజు, పాపారావు, శ్రీనివాస్, ఓదెలు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దపల్లిరూరల్: మండలంలోని పెద్దబొంకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచర్లుగా పనిచేసిన హఫీజ్, మంజుల బదిలీ అయ్యారు. వీరిని బుధవారం గ్రామస్తులు సత్కరించారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో 28న నిర్వహించే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి కోరారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన పీఓడబ్ల్యూ కమాన్‌పూర్ మండలం 7వ మహాసభలో మాట్లాడారు. అనంతరం పీఓడబ్ల్యూ నూతన కమిటీని ప్రకటించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, ఉపాధ్యక్షుడు అశోక్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బుచ్చమ్మ పాల్గొన్నారు.

కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మారం: మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి ఛాయాదేవి తెలిపారు. కేజీబీవీలో నైట్ వాచ్‌మెన్, మోడల్ స్కూల్‌లో హెడ్ కుక్ కోసం ఈ నెల 27లోగా అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నైట్ వాచ్‌మెన్ కోసం పదో తరగతి సర్టిఫికెట్‌తో పాటు ఆధార్, కులం, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లు జత చేసి కేజీబీవీ ఇన్‌చార్జికి అందించాలన్నారు.

క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థికసాయం

గోదావరిఖనిటౌన్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రెసిడెంట్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరీశ్‌రెడ్డి పిలుపు మేరకు 15ఏళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న గూడూరి సుశీలాదేవి వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం రూ.10వేలు అందించారు.

అల్ఫోర్స్‌లో ఫుడ్ ఫెస్టివల్

సుల్తానాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి హెల్దీ ఫుడ్, అన్ హెల్దీఫుడ్‌పై అవగాహన కల్పించారు.

ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతానికి కృషి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో ఐఎన్టీయూసీ అనుబంధ రామగుండం రీజియన్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. పీటీఎస్‌లోని ఆయన నివాసంలో బుధవారం ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు సీహెచ్‌పీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గోషిక రవిని యూనియన్ ఉపాధ్యక్షుడిగా, బొద్దున శ్రీనివాస్‌ను కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాలు అందించారు.

క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో గంగయ్య

పెద్దపల్లిరూరల్: మండలంలోని ప్రతీ గ్రామంలో క్లోరినేషన్ చేసిన తాగునీరు ఇంటింటికీ సరఫరా అయ్యేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో గంగయ్య ఆదేశించారు. పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్లను నిత్యం పరిశీలించి లీకేజీ లేకుండా చూడాలని, ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్, ఏపీవో రమేశ్ తదితరులు ఉన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలి



నియామక పత్రాలు అందుకున్న వారితో జీఎం

గోదావరిఖని: మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల పిల్లలకు బుధవారం ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఐదుగురుకి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరిస్తూ సంస్థ పురోభివృద్ధిలో ముందుండాలని సూచించారు. అధికారులు రాజేంద్రప్రసాద్, వంశీధర్ ఉన్నారు.

కార్పొరేట్ సేఫ్టీ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎం సూర్యనారాయణ

గోదావరిఖని: కార్పొరేట్ సేఫ్టీ జీఎంగా పనిచేస్తూ ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కె.గురువయ్యను బుధవారం ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం ఎన్.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, పర్సనల్ డీడీఎం జి.రాజేంద్రప్రసాద్, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, రెస్క్యూ మేనేజర్ మాధవరావు పాల్గొన్నారు.

రేపు వృత్తి శిక్షణ పరీక్ష

గోదావరిఖని: సింగరేణి సేవాసమితి ఆర్జీ–1 ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ సమీపంలోని కమ్యూనిటీ హాలులో ఈనెల 26న వృత్తిశిక్షణ పరీక్ష నిర్వహించనున్నట్లు జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. 2023–24లో నిర్వహించిన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్ తదితర 18 వృత్తి శిక్షణ తరగతులకు హాజరైన 496 మందికి పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 10గంటలకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విఠల్ నగర్, సీతానగర్, శారదానగర్, పవర్‌హౌస్‌కాలనీ, దుబ్బపల్లి, చందనపూర్, సింగిరెడ్డిపల్లి గ్రామలకు వర్షాభావ పరిస్థితులతో ప్రత్యేకించి మూడు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, తయారు చేసిన రికార్డులు, కుట్టిన మెటీరియల్ తీసుకొని రావాలన్నారు.

27న సెంటినరీకాలనీలో..

రామగిరి: సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో 2023–24లో శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల27న పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్జీ–3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి తెలిపారు. కల్వచర్ల, సెంటనరీకాలనీ, రత్నాపూర్, లద్నాపూర్, జూలపల్లి గ్రామాల్లో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, జూట్ బ్యాగుల తయారీ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు సెంటనరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో 27న మధ్యాహ్నం ఒంటిగంటకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కమిషనరేట్‌లో ముగ్గురు సీఐల బదిలీ

గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ఆదేశాలు వెలువడ్డాయి. ఈమేరకు మల్టీజోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీజోన్ ఐజీలో వెయిటింగ్‌లో ఉన్న ఎం.రాజ్‌కుమార్ రామగుండం టాస్క్‌ఫోర్స్–2 సీఐగా, సైబర్‌క్రైం సీఐగా పనిచేస్తున్న సి.రాజును మంథని సీఐగా, మంథని సీఐ వెంకటేశ్వర్లును మల్టీజోన్–1 ఐజీకి బదిలీ చేశారు.

పలువురు ఎస్‌ఐల బదిలీ

రామగుండం పోలీస్‌కమిషనరేట్‌లో 13మంది ఎస్సైలను బదిలీచేస్తూ బుధవారం ఆదేశాలు వెలువడ్డాయి.

ఎస్సై పేరు	ప్రస్తుతం	బదిలీ
డి.కిరణ్‌కుమార్	సీఎస్‌బీ, రామగుండం	తాండూర్
సీహెచ్ కిరణ్‌కుమార్	తాండూర్	సీఎస్‌బీ, రామగుండం
బి.సౌజన్య	బెల్లంపల్లి	మాదారం
జి.అనూష	మాదారం	వీఆర్, రామగుండం
కె.మహేందర్	రామకృష్ణాపూర్	బెల్లంపల్లి
డి.రమేశ్	బెల్లంపల్లి	వీఆర్, రామగుండం
సీహెచ్.రమేశ్	తిర్యాణి	తాళ్లగురిజాల
జి.నరేశ్	తాళ్లగురిజాల	వీఆర్, రామగుండం
ఆర్.అశోక్	వీఆర్,ములుగు	ఘన్‌పూర్
ఎం.సాంబమూర్తి	ఘన్‌పూర్	సీసీఎస్, భూపాల్‌పల్లి
కె.భాస్కర్‌రావు	సీసీఎస్ భూపాల్‌పల్లి	వీఆర్, భూపాల్‌పల్లి
ఎన్.సందీప్‌కుమార్	జైనూర్	రేగొండ
ఎన్.రవికుమార్	రేగొండ	వీఆర్, భూపాల్‌పల్లి

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



గోదావరిఖని: కేక్ తినిపిస్తున్న చందర్

గోదావరిఖని/పెద్దపల్లిరూరల్/జ్యోతినగర్/జూలపల్లి/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/ఓదెల/పాలకుర్తి/కమాన్‌పూర్/ధర్మారం/సుల్తానాబాద్/యైటింక్లయిన్‌కాలనీ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నదానం చేశారు. ఆలయాల్లో పూజలు చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవు

మంథని: బస్సులు నడిపేటప్పుడు డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని పెద్దపల్లి వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే మసూద్ అన్నారు. మంథని బస్ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రవణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఏంజల్, ఎల్‌హెచ్ శ్రీనివాస్, ఆర్‌హెచ్‌సీ వెంకటేశ్వర్లు, ఎస్‌డీఐ గోపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి: గోదావరిఖనిలో 28న జరగనున్న ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఏడో మహాసభల పోస్టర్‌ను బుధవారం సెంటనరీకాలనీలో పీవోడబ్ల్యూ నాయకురాలు రజిత ఆవిష్కరించారు. లక్ష్మి, రేణుక, రాధ, తిరుమల, వసంత, రాజమ్మ, భాగ్య, సరోజ, పద్మ, శాంత, విజయ, సావిత్రి పాల్గొన్నారు.